# Minister of State for External Affairs Smt. MeenakashiLekhi's visit to Switzerland (September 28-30, 2021)

October 08, 2021

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీమతి మీనాక్షి లేఖి స్విట్జర్లాండ్ పర్యటన (సెప్టెంబర్ 28-30, 2021)

అక్టోబర్ 08, 2021

విదేశీ వ్యవహారాలు మరియు సాంస్కృతిక శాఖ సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీమతి మీనాక్షి లేఖి, 2021 సెప్టెంబర్ 28-30 తేదీల్లో స్విట్జర్లాండ్‌లో అధికారిక పర్యటన జరిపారు. ఆమె తన పర్యటన సందర్భంగా స్విస్ కాన్ఫెడరేషన్ అధ్యక్షుడు గౌరవనీయ గయ్ పర్మెలిన్‌ను 2021 సెప్టెంబర్ 29న బెర్న్‌లో కలుసుకున్నారు. ఇరు పక్షాలు తమ మధ్య దీర్ఘకాలికంగా కొనసాగుతున్న ద్వైపాక్షిక సంబంధాలతో పాటు వాణిజ్యం మరియు పెట్టుబడులు, సైన్స్ అండ్ టెక్నాలజీ, సాంస్కృతిక మరియు ప్రజల మధ్య నెలకొన్న పటిష్టమైన సంబంధాల గురించి చర్చించారు.

స్విస్ పార్లమెంట్ సభ్యులతో ఎంఓఎస్ భేటీ అయ్యారు అలాగే "వర్ధమాన మార్కెట్లలో మౌలిక సదుపాయాలు – వృద్ధికి చోధకం మరియు వాస్తవ ప్రభావం" అనే పేరుతో నిర్వహించిన మొట్టమొదటి ఎన్‌జెడ్‌జెడ్ ఇంపాక్ట్ ఫైనాన్స్ సదస్సుకు గౌరవ అతిథిగా హాజరయ్యారు. ఈ సదస్సులో ఆమె "వాతావరణ మార్పు (క్లైమేట్ చేంజ్), పునరుత్పాదక ఇంధనం మరియు భారత్ యొక్క ప్రతిష్ఠాత్మక క్లైమేట్ లక్ష్యానికి మద్దతు అందించే విషయంలో విదేశీ పెట్టుబడుల ప్రాధాన్యత" అనే అంశంపై మాట్లాడారు. స్విస్ భారత్ చాంబర్ ఆఫ్ కామర్స్ 18వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎం)లో ఆమె కీలక వక్తగా పాల్గొన్నారు అలాగే జ్యూరిచ్‌లోని ప్రవాస భారతీయ సభ్యులనుద్దేశించి ప్రసగించారు.

విలెన్యూవ్‌లోని మహాత్మా గాంధీ విగ్రహానికి ఎంఓఎస్ నివాళులు అర్పించారు అలాగే జెనీవా కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న దిగ్గజ అంతర్జాతీయ సంస్థల సభ్యులతో సంభాషించారు. అంతర్జాతీయ సమాజం నుండి ఆహ్వానితులతో అలాగే ఖాదీ వస్త్రాల ప్రదర్శనతో "భారతీయ చీరల యొక్క అద్భుతమైన తరతరాల గాథ యొక్క వేడుక" అనే పేరుతో డబ్ల్యూఐపీఓ ప్రాంగణంలో నిర్వహించిన 'భారత్ @ 75 ఆజాదీ కా అమృత్ మహోత్సవ్' కార్యక్రమంలో ఎంఓఎస్ కీలక వక్తగా పాల్గొన్నారు.

‘మహాత్మా గాంధీ యొక్క స్విస్ నివాసం” అనే పేరుతో విడుదల చేసిన బుక్‌లెట్‌తో సహా జ్యూరిచ్‌లో భారతీయ పౌరులు నిర్వహించిన కార్యక్రమంలో ఎంఎస్ ప్రసంగించారు. ప్రవాస భారతీయ మహిళా రచయితలు రాసిన చిన్న కథల సంకలనాన్ని కూడా ఆమె విడుదల చేశారు. స్విట్జర్లాండ్‌లో ఉన్న ప్రముఖ యోగా అభ్యాసకులతో కలిసి యోగా కార్యక్రమంలో కూడా ఆమె పాల్గొన్నారు.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 08, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.